సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
సీమకిరణం
SK1 one NEWS HD
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 124 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 24-07-2026

★నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ. 641 కోట్ల పరిపాలనా అనుమతి

★పుష్కరాల నిర్వహణ, బందోబస్తు కోసం రూ. 50 కోట్లు విడుదల

★క్వాంటం పరిశోధనలకు అమరావతి బెస్ట్ ప్లేస్

★క్వాంటం హబ్‌గా అమరావతిని తీర్చిదిద్దడంపై కీలక చర్చలు

★ఈ ఏడాది డిసెంబరు నాటికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ప్రారంభం

★ఏపీతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు క్వాంటినమ్ ఆసక్తి

★క్వాంటం పరికరాల ఉత్పత్తికి సహకరిస్తామన్న సంస్థ ప్రతినిధులు

★అమరావతిలో క్వాంటం ఫైనాన్స్ హబ్ ఏర్పాటు చేయనున్న పీఎన్‌బీ

★రాష్ట్ర ప్రభుత్వం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధ్య కీలక ఒప్పందం

★దేశంలోనే ఇలాంటి హబ్ ఏర్పాటు చేస్తున్న తొలి బ్యాంకుగా పీఎన్‌బీ

★బ్యాంకింగ్ సైబర్ భద్రత, మోసాల నివారణే ప్రధాన లక్ష్యం

★డిజిటల్ అక్షరాస్యత పెంచాలని సీఎం చంద్రబాబు సూచన

### చేనేత కార్మికుల కోసం 'నేతన్న భరోసా'

# పథకానికి ఆమోదం

**అమరావతిలో పీఎన్‌బీ క్వాంటం హబ్...**

**నేతన్న భరోసాకు ఆమోదం, ఉద్యోగాల భర్తీపై ఉపసంఘం**

**3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై అధ్యయనానికి ఉపసంఘం**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అత్యాధునిక టెక్నాలజీలకు కేంద్రంగా మార్చే దిశగా మరో కీలక అడుగు పడింది. అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ)లో "క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్" ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం కుదిరింది. గురువారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఏపీ క్వాంటం మిషన్, పీఎన్‌బీ ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. దేశంలో బ్యాంకింగ్ రంగం కోసం ప్రత్యేకంగా ఒక క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన మొట్టమొదటి బ్యాంకుగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ నిలవడం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. మిగతా 2లో

### ప్రభుత్వ శాఖల్లో పెండింగ్

# కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు

పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమిటీలు, నోడల్ అధికారులు, ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటుపై దృష్టి

న్యాయ,మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

పబ్లిక్ లిటిగేషన్ పాలసీ- పై మంత్రి వర్గ ఉపసంఘం భేటి



రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం (ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీ ) అమలు, విధివిధానాల ఖరారు కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం గురువారం భేటీ అయింది. వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. లిటిగేషన్ పాలసీపై గతంలో నిర్వహించిన మంత్రివర్గ మిగతా 2లో

### నీట్‌ను రద్దు చేయాల్సిందే: జంతర్ మంతర్ విద్యార్థుల ఆందోళనకు స్టాలిన్ మద్దతు



రాష్ట్రాల విద్యా విధానాలను గౌరవించాలన్న స్టాలిన్

కోట్లు పిండుకునే కోచింగ్ సెంటర్ల ఆధిపత్యానికి నీట్ రెడ్ కార్పెట్ పరిచిందని మండిపాటు

రాష్ట్రాల హక్కులు కాపాడబడాలంటే నీట్ రద్దు అనివార్యమని వ్యాఖ్య

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'నీట్' పరీక్షకు వ్యతిరేకంగా రోడ్డెక్కిన విద్యార్థుల పోరాటానికి తమిళనాడు మిగతా 2లో

### డబుల్ ఇంజిన్ ఎన్డీఏ ప్రభుత్వంతో రాయలసీమ అభివృద్ధికి మరో మైలురాయి



❄ముదిగుబ -కదిరి NH-42 విస్తరణకు 679.71 కోట్ల మంజూరు ప్రధాని మోదీ, నితిన్ గడ్కరీ చంద్రబాబు కృతజ్ఞతలు

❄యస్. విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు

❄శ్రీ సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ--కదిరి మధ్య జాతీయ రహదారి (NH-42)ను 679.71 కోట్ల వ్యయంతో 4-లేన్ల రహదారిగా విస్తరించి, బలోపేతం చేయాలని నేడు నిధులు విడుదల చేసి ప్రకటించారు.

శ్రీ సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ--కదిరి మధ్య జాతీయ రహదారి (NH-42)ను 679.71 కోట్ల వ్యయంతో 4-లేన్ల రహదారిగా విస్తరించి, మిగతా 2లో

### పంచదార్ల అక్రమ మైనింగ్‌పై

# డిప్యూటీ సీఎం పవన్ సీరియస్.. విచారణకు ఆదేశం

**తాగునీటి ఎద్దడికి చెక్ పెడదాం**

● అనుమతుల తక్షణ రద్దు..

● అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండల పరిధిలోని పంచదార్ల కొండ రెవెన్యూ భూముల్లో జరిగిన అక్రమ గ్రావెల్, మట్టి తవ్వకాలపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ-పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు.

● ఈ పర్యావరణ ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ను ఆయన ఆదేశించారు.



అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండల పరిధిలోని పంచదార్ల కొండ రెవెన్యూ భూముల్లో జరిగిన అక్రమ గ్రావెల్, మట్టి తవ్వకాలపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ-పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ పర్యావరణ ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరిపి మిగతా 2లో

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే

# కక్షసాధింపులకు పాల్పడుతున్నారు

**మీ దౌర్జన్యాలకు నేను భయపడను.. వెనక్కి తగ్గను: భూమన**

● కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనం.. చంద్రబాబుపై భూమన తీవ్ర విమర్శలు

● తిరుపతిలో 16 ఎకరాల భూమిని భూమన కబ్జా చేశారనే ఆరోపణలు

● భూమిని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

● 21 ఏళ్ల క్రితమే ఆ భూమిని కొనుగోలు చేశానన్న భూమన

● గతంలో సీఎంగా ఉన్నప్పుడు ఇవి ఆక్రమణలుగా మీకు కనిపించలేదా అని ప్రశ్న



టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి తిరుపతిలో భూకబ్జా చేసినట్టు ఆరోపణలు వచ్చిన దాదాపు 16 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ స్థలంలో ఉన్న మిగతా 2లో

# మేం చమురు అమ్మకపోతే.. ఎవరినీ అమ్మనివ్వం'

● పశ్చిమాసియాలో క్రూడాయిల్ సంక్షోభం మరింత ప్రమాదకర మలుపు తిరిగింది.

● అంతర్జాతీయ ఆంక్షలు, అమెరికా సైనిక చర్యల కారణంగా తమ చమురు ఎగుమతులకు అడ్డంకులు కలిగిస్తే ఆ ప్రాంతం నుంచి చమురు సరఫరాను పూర్తిగా నిలిపివేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది.



పశ్చిమాసియాలో క్రూడాయిల్ సంక్షోభం మరింత ప్రమాదకర మలుపు తిరిగింది. అంతర్జాతీయ ఆంక్షలు, అమెరికా సైనిక చర్యల కారణంగా తమ చమురు ఎగుమతులకు మిగతా 2లో

# చారిత్రాత్మక అణు డీల్‌పై అమెరికా-సౌదీ సంతకం

● పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది.

● సౌదీ అరేబియాతో పౌర అణు సహకార ఒప్పందం కుదుర్చుకుంది.



వాషింగ్టన్ : పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. సౌదీ అరేబియాతో పౌర అణు సహకార ఒప్పందం కుదుర్చుకుంది. మిగతా 2లో

# ఇక పట్టా భూములపై 'నిషేధం' ఉండదు



❖ ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై పట్టా భూములు నిషేధ జాబితా 22(ఏ)లో ఉంచకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ భరోసా ఇచ్చారు.

❖ ప్రైవేటు భూములను నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా అధికారులు నిషేధ జాబితాలో చేర్చకుండా నిబంధనలను పకడ్బందీగా రూపొందించామని తెలిపారు.

ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై పట్టా భూములు నిషేధ జాబితా 22(ఏ)లో ఉంచకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ భరోసా ఇచ్చారు. మిగతా 2లో

➤ బాల గంగాధర్ తిలక్‌కు వైఎస్ జగన్ నివాళి

➤ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఎందుకు అరెస్టు చేశారు?.. చంద్రబాబు ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించడమే ఆయన నేరమా?

➤ పిల్లాడు పొరపాటున యాక్సిడెంట్ చేస్తే తండ్రికి ముడిపెట్టడం అన్యాయం కాదా?.. బాబు ఎల్లోమీడియాలో రాయించిందే కేసుగా మారుతోంది

➤ రాష్ట్రంలో అమలవుతున్న కొత్త చట్ట వ్యవస్థ ఇదే

➤ "అరెస్టులతో వైఎస్సార్‌సీపీని భయపెట్టలేరు. ప్రజల కోసం పోరాడే ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు పార్టీ పూర్తి అండగా నిలుస్తుంది."

➤ స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ జయంతి.

➤ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్... బాల గంగాధర్ తిలక్‌కు నివాళి అర్పించారు

➤ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా తిలక్ సాగించిన రాజీలేని పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు

### ప్రశ్నించే నాయకుల

# గొంతునొక్కాలన్న కుట్ర!

**కార్మికులకు అండగా వైఎస్సార్‌సీపీ: వైఎస్ జగన్**

**మరో పోరాటానికి వైఎస్సార్‌సీపీ సిద్ధం**



స్వాతంత్ర్య సమర యోధుడు బాల గంగాధర్ తిలక్ జయంతి. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్... బాల గంగాధర్ తిలక్‌కు నివాళి అర్పించారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా తిలక్ సాగించిన రాజీలేని పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు .వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'స్వరాజ్యం నా జన్మహక్కు.. దానిని సాధించి తీరుతాను అనే నినాదంతో యావత్ భారత జాతిని స్వాతంత్ర్యోద్యమ బాటలో నడిపించిన మహనీయుడు లోకమాన్య బాల గంగాధర్ తిలక్. ప్రజల్లో ఆత్మగౌరవాన్ని, మిగతా 2లో

### సనాతన ధర్మాన్ని రాజకీయ లబ్ధికి వాడుకోవద్దు



▶▶ తిరుమలను రాజకీయం చేయొద్దు

▶▶ వైసీపీ హయాంలో ఎన్నో ఆలయాలపై దాడులు జరిగాయని మండిపాటు

▶▶ ఏ అంశంపై అయినా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను రాజకీయావసరాలకు వేదికగా మార్చవద్దని టీటీడీ బోర్డు సభ్యుడు, మిగతా 2లో

## జూలై 29న గురు పౌర్ణమి సందర్భంగా భక్తులందరికీ శిరిడి సాయిబాబా కమిటీ ఆహ్వానం



**డోన్ టౌన్, జూలై 23,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని ఎన్‌హెచ్,-44 జాతీయ రహదారి పక్కన ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో జూలై 29 (బుధవారం) గురు పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మందిర కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు,పూజలు,భజనలు,హారతులు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ పవిత్ర వేడుకల్లో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందాలని కోరుతూ మందిర కమిటీ ఆహ్వాన పత్రాన్ని విడుదల చేసింది.ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్),భాష్యం రమణ,చాటకొండ శ్రీనివాసులు,కందుకూరి పార్థసారథి,కొండ సురేష్,ఆలా మల్లికార్జున,ముని కృష్ణయ్య,రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## డోన్ లో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు తో సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, జూలై 23,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం" కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, పట్టణ మరియు మండల అధ్యక్షులతో ప్రత్యేక అవగాహన, శిక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు."2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలను గ్రామాలు, వార్డులు, బూత్ స్థాయిలో విస్తృతంగా వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పనితీరును వివరించి, ప్రజాభిమానాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కృషితోనే పార్టీ మరింత బలపడుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రతి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహణ, ప్రచార విధానం, ఇంటింటి ప్రచారం, ప్రజలతో సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా అవగాహన కల్పించారు. సమావేశానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, పట్టణ, మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వాసవి మాతకు శాఖంబరి దేవి అలంకారం



**ప్యాపిలి, జూలై 23 (సీమ కిరణం న్యూస్):** పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి గురువారం భక్తిశ్రద్ధలతో శాఖంబరి దేవి అలంకారం నిర్వహించారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ధాన్యాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించగా ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు మరియు భక్తులు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. శాఖంబరి దేవి అలంకారం సందర్భంగా లోకక్షేమం, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు

## మెగా పీటీఎం 4.0కు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి ఆహ్వానం



**ప్యాపిలి, జూలై 23 (సీమ కిరణం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పీటీఎం 4.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్యాపిలి మండల విద్యాధికారులు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేసి, మెగా పీటీఎం కార్యక్రమం లక్ష్యాలు, విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలల అభివృద్ధి, ప్రభుత్వ విద్యా సంస్కరణలు, ఉపాధ్యాయులు--తల్లిదండ్రుల మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, ప్రభుత్వ విద్య బలోపేతానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొంటూ, కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయడానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## నీ ప్రశ్న పత్రం లీకేజ్ కి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ర్యాలీ




**నెల్లూరు టౌన్, జులై 23, (సీమకిరణం న్యూస్) :** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ గురువారం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రాజా ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆల్ ఇండియా కోట సీట్లు, డీమ్డ్ యూనివర్సిటీ సీట్ల వరకే నీట్ పరీక్షని పరిమితం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ సీట్లలో 25% ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థులకు కేటాయించాలన్నారు. నీట్ పరీక్ష లో పర్సంటైల్ విధానాన్ని రద్దుచేసి, పర్సంటేజ్ విధానాన్ని తీసుకురావాలన్నారు నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి నైతికత బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. గత 10 సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వంలో 156 సార్లు ప్రశ్నపత్రాలు లీకయ్యాయిఅన్నారు. దేశంలో యువత మొత్తం ఆందోళనలో ఉందన్నారు. దేశంలోని యువత మొత్తం తమ భవిష్యత్తును అగమ్యగోచరంగా చేసిన బిజెపి ప్రభుత్వం పైన నిరసన ధ్వనులు తెలియజేస్తున్నారు. ఆల్ ఇండియా కోట మరియు డీమ్ యూనివర్సిటీలో సీట్ల వరకే నీట్ పరీక్షను పరిమితం చేయాలన్నారు ఏ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు సంబంధించి ఆ రాష్ట్ర పరిధిలోనే పరీక్ష నిర్వహిస్తేనే న్యాయం జరుగుతుందన్నారు ప్రతి రాష్ట్రంలో మెడికల్ కాలేజీలో ఉన్న సీట్లలో, ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థులకు 25 శాతం కేటాయించాలన్నారు.పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు కోచింగ్ సెంటర్లకు పెడుతున్న ఖర్చు దేశ బడ్జెట్ కు మించిపోతుందన్నారు. నీట్ ఎగ్జామ్ లో పర్సంటైల్ కటాఫ్ విధానాన్ని రద్దుచేసి, పర్సంటేజ్ విధానాన్ని తీసుకురావాలన్నారు. విద్య అనేది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశం దానిని కాస్త కేంద్రం చేతిలోకి తీసుకోవడం వలన ఈ రోజు రాష్ట్రాలలో ఉండేటువండి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు . విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహించకుండా, నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ గారిని, ఎంపిలను అరెస్టు చేయడం దారుణమన్నారు. అధికారం ఉందని పోరాటాలు చేసే వారిని నిర్బంధించడం సరైన పద్ధతి కాదుఅన్నారు.విజయవాడ కార్యాలయం పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బిజెపి నాయకుల దాడిని ఖండిస్తున్నాం అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ కి నైతికత బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులకు, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, మీడియా మిత్రులకు తెలిపె

## జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి







జూలై 25న ఆస్పరిలో 'సంజీవని' ప్రారంభోత్సవం -- శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

హెలిప్యాడ్, సభా వేదిక, పీహెచ్‌సీ, పార్కింగ్ తదితర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి, జూలై 23, (సీమకిరణం న్యూస్) :** ఈ నెల 25వ తేదీన ఆస్పరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ప్రారంభం కానున్న 'సంజీవని' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం ఆస్పరి మండల కేంద్రంలోని హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, సీఎంవో కార్యాలయ అధికారులతో కలిసి కార్యక్రమ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'సంజీవని' కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రోగి ఆసుపత్రికి వచ్చిన నిమిషం నుంచి వైద్య సేవలు పూర్తయ్యే వరకు ప్రతి దశను పారదర్శకంగా, వేగవంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. సంజీవని కార్యక్రమంలో ప్రతి రోగికి నమోదు నుంచి వైద్య పరీక్షలు, నిపుణుల సలహా, ల్యాబ్, ఫార్మసీ, కౌన్సెలింగ్ వరకు సమగ్ర వైద్య సేవలు ఒకే వేదికపై అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలు, గర్భిణీల సంరక్షణ, వ్యాక్సినేషన్, కుటుంబ సంక్షేమం తదితర సేవలను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచేందుకు స్పష్టమైన సూచిక బోర్డులు, మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు ప్రతి ఏర్పాటును అత్యంత సమగ్రంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినంత తాగునీరు, సదుపాయాలు, పరిశుభ్రమైన పారిశుద్ధ్య ఏర్పాట్లు, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యం, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ మరియు కమ్యూనికేషన్ వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లు, దిశా నిర్దేశక బోర్డులు, ప్రజల రాకపోకలకు అనుకూలమైన మార్గాల ఏర్పాటు వంటి అన్ని అంశాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రతి శాఖ తనకు కేటాయించిన బాధ్యతలను సమయపాలనతో పూర్తి చేసి, పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఏ చిన్న నిర్లక్ష్యానికీ తావు లేకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, డిపివో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నగిరి గోల్డ్ మైన్ ఇకపై 'స్వర్ణగిరి గోల్డ్ మైన్'

దేశంలో స్వాతంత్ర్యం తర్వాత ఏర్పాటైన తొలి ప్రైవేట్ బంగారు గనికి కొత్త గుర్తింపు

కర్నూలు జిల్లా బంగారు గనికి అధికారికంగా పేరు మార్చిన రాష్ట్ర ప్రభుత్వం




**అమరావతి, జూలై 23, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లాలోని జొన్నగిరి గోల్డ్ మైన్ పేరును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 'స్వర్ణగిరి గోల్డ్ మైన్' గా మార్చింది. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రైవేట్ రంగంలో ఏర్పాటైన తొలి బంగారు గనిగా గుర్తింపు పొందిన ఈ గని భవిష్యత్తులో దేశంలోనే ప్రముఖ బంగారం ఉత్పత్తి కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పరిధిలోని పగిడిరాయి, జొన్నగిరి, ఎర్రగుడి గ్రామాల సరిహద్దుల్లో ఈ బంగారు గని విస్తరించి ఉంది. మొత్తం 597.820 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ గనిలో ప్రధానంగా బంగారాన్ని వెలికితీస్తున్నారు. దీంతో పాటు వెండి, రాగి, సీసం, జింక్ వంటి ఇతర ఖనిజాలను కూడా తవ్వుతున్నారు. బంగారం వెలికితీత కోసం జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రభుత్వం 30 సంవత్సరాల మైనింగ్ లీజును మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఏడాది జూన్‌లో గనిని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ప్రాసెసింగ్ ప్లాంట్‌లో వాణిజ్య బంగారం ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో ప్రైవేట్ రంగంలో ఏర్పాటైన తొలి బంగారు గని కావడంతో దీనికి ఉన్న జాతీయ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని 'స్వర్ణగిరి' అనే పేరు పెట్టారు. 'స్వర్ణం' అంటే బంగారం, 'గిరి' అంటే కొండ అని అర్థం. ఈ ప్రాంతంలో బంగారం లభించే కొండలు ఉండటంతో ఈ పేరు పెట్టారు. అంతేకాకుండా పురాతన కాలం నుంచే ఈ ప్రాంతంలో బంగారం వెలికితీసిన చారిత్రక నేపథ్యం కూడా ఈ పేరుకు ప్రత్యేకతను ఇస్తోంది. జొన్నగిరి ప్రాంతానికి సుదీర్ఘమైన ఖనిజ చరిత్ర ఉంది. ఇది ఈస్ట్రన్ ధార్వార్ క్రేటన్‌లోని జొన్నగిరి గ్రీన్‌స్టోన్ బెల్ట్‌లో భాగంగా ఉంది. ఈ ప్రాంతంలో పురాతన కాలం నాటి శిథిలాలు, రాళ్లను పగలగొట్టిన గుర్తులు, పాత తవ్వకాల ఆనవాళ్లు కనిపిస్తాయి. శతాబ్దాల క్రితమే ఇక్కడ బంగారం వెలికితీసినట్లు ఈ ఆనవాళ్లు సూచిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని ఖనిజ వనరులు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దృష్టిని కూడా ఆకర్షించాయి. స్వర్ణగిరి గోల్డ్ మైన్‌లో ఓపెన్ పిట్ మైనింగ్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. మూడు దశల క్రషింగ్, బాల్ మిల్ గ్రైండింగ్, నెల్సన్ కాన్సంట్రేటర్ గ్రావిటీ సర్క్యూట్ వంటి ఆధునిక సాంకేతిక విధానాలను వినియోగిస్తున్నారు. అలాగే సీఐఎల్ లీచింగ్, ఎల్యూషన్, ఎలక్ట్రో విన్నింగ్, డోరే స్మెల్టింగ్ వంటి ఆధునిక ప్రక్రియలతో కూడిన ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేశారు. జొన్నగిరి గోల్డ్ మైన్ పేరును అధికారికంగా మార్చాలని రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు ముఖేష్ కుమార్ మీనా ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై మైనింగ్ ప్లాన్‌లు, చట్టపరమైన అనుమతులు, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ , పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ తదితర అధికారిక రికార్డుల్లో కూడా 'స్వర్ణగిరి గోల్డ్ మైన్' పేరును నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ఎల్ నినో ప్రభావం నుండి ఉద్యాన పంటల రక్షణ



**నెల్లూరు టౌన్, జులై 23, (సీమకిరణం న్యూస్) :** నెల్లూరు జిల్లాలో 40339 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు చేయబడుచున్నది. ప్రధానముగా నిమ్మ, మామిడి అధిక విస్తీర్ణములో సాగు చేయుచున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్ నినో దృష్టిలో పెట్టుకొని రైతులు ఉద్యాన వన పంటల సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ ద్వారా గుళికల రూపంలో ఉన్న ఈ పధతిని పాటించడం ద్వారా నేల గుల్లబారి సారవంతముగా మారుతుంది. వర్షాధార లేదా వర్షాలు ఆలస్యమయ్యే ప్రాంతాలలో పంటలను ఎండిపోకుండా నిరోధిస్తుంది. పంట అవశేషాలను "మల్చ్" (గడ్డి లేదా ఆకులు కప్పడం) లాగా వాడటం వల్ల తేమ ఆవిరి కాకుండా కాపాడుకోవచ్చుఅన్నారు.వీడ్ మాట్స్ ను ఉపయోగించడం వలన కలుపు పెరుగుదలను అరికట్టవచ్చును. నేలలో తేమను ఎక్కువ రోజులు నిలుపుతుంది. చేతితో కలుపు తీయడం లేదా రసాయన మందులు వాడటం వంటి పనులకు అయ్యే ఖర్చు మరియు సమయం తగ్గుతుంది. వేసవిలో వేడిని నియంత్రిస్తూ మొక్కల వేర్లకు స్థిరమైన ఉష్ణోగ్రతను అందిస్తుంది. ఉద్యాన శాఖ ద్వారా ఎకరాకు రూ.100000/- లు రాయితీ ఇవ్వబడుతుంది.

### వాతావరణ ఆధారిత

జిల్లాలో నిమ్మ పంటకు భీమా పథకం అమలు చేయబడుతుంది. ఈ భీమా పదకములో ఎకరాకు రూ.2429/- లు ప్రీమియం చెల్లించినట్లయితే అకాల వాతావరణ పరిస్థితులలో పంట దెబ్బతిన్నట్లయితే (నిబంధనలకు లోబడి) భీమా వస్తుంది. సూక్ష్మ బిందు సేద్యం వలన నీటిని పొదుపుగా వాడుకొనవచ్చు అన్నారు ఉన్న నీటిని ఎక్కువ రోజులు ఉపయోగించవచ్చునుఅన్నారు. పద్ధతులను ఉపయోగించి ఈ ఎల్ నినో నుండి ఉద్యాన పంటలను కాపాడుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి యమ్.వి.సుబ్బా రెడ్డి తెలిపారు.

## డోన్ బీసీ బాలికల హాస్టల్‌కు రూ.25 వేల విలువైన నీటి ట్యాంకు విరాళం



**డోన్ టౌన్, జూలై 23,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణానికి చెందిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పవన్ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డోన్ బీసీ బాలికల హాస్టల్‌కు రూ.25 వేల విలువైన 2 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును విరాళంగా అందజేశారు. హాస్టల్‌లోని విద్యార్థినులకు తాగునీరు, ఇతర అవసరాలకు నీటి నిల్వ సౌకర్యం మెరుగుపడేలా ట్యాంకును అందించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. ఈ సందర్భంగా డోన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంతియాజ్ భాష, సబ్ జైలు ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొని పవన్ సేవాభావాన్ని అభినందించారు. సమాజంలోని దాతలు విద్యార్థుల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. పవన్ అందించిన ఉదార విరాళానికి హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డోన్ ఇండోర్ సెటిల్ సభ్యులు జహీర్, జయరంగా రెడ్డి, కర్ణాకర్, శ్రీకాంత్‌తో పాటు బీసీ బాలికల హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం.

## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!











ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్త ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చుట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చుట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.


సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చుట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చుట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!

గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?



### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూం×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?


ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

### విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### అఖిల భారత విద్యార్థి సమాఖ్య అఖిల భారత యువజన సమాఖ్య




**వెల్దుర్తి, జూలై 23, (సీమ కిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలో నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, జూలై 24న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువజనులు, ప్రజలు విజయవంతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య -- అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, జూలై 24న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య -- అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు సుధీర్ నాయుడు, మనోహర్, అడవి రాముడు, ఉపాధ్యక్షుడు బాలు, రామాంజనేయులు, సునీల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. డతాయి.

# కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com